RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

24 అక్టోబర్ 2022

సోమవారం | మేడ్చల్
సంపుటి : 5, సంచిక :236

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.......

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.
8142325167

## దేశప్రజలకు సీఎం కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దీపావళి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలందరికీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానకి ప్రతీకగా దీపావళిని దేశ ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకొంటారని ఆయన అన్నారు. అజ్ఞానాంధకారాన్ని పారదోలి జ్ఞానపు కాంతులు ప్రసరింపజేయడమనే తత్వాన్ని దీపావళి మనకు నేర్పుతుందన్నారు. తెలంగాణ మాదిరిగానే దేశప్రజలందరి జీవితాల్లో ఆనందపు ప్రగతి కాంతులు వెల్లివిరియాలని, సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలనిదీపావళి సందర్భంగా సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. బాణాసంచా వెలిగించే సందర్భంలో ప్రమాదాలకు గురికాకుండా, భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు.

## ఢిల్లీకి రాహుల్..
# భారత్ జోడో యాత్రకు బ్రేక్

### తెలంగాణలోకి రాహుల్ కు ఘనస్వాగతం... రాష్ట్రంలోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్ర

- కృష్ణా వంతెన వద్ద స్వాగతించిన కార్యకర్తలు
- రాహుల్ తో కలిసి నడిచిన రేవంత్, భట్టి, ఉత్తమ్, మధుయాష్కీ తదితరులు
- యాత్రకు మూడు రోజుల పాటు విరామం
- 27న మక్తల్ నుంచి మళ్లీ రాహుల్ యాత్ర




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మహబూబ్ నగర్: భారత్ జోడో యాత్రను అడ్డుకునే కుట్రలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా దాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదని చెప్పారు. రాష్ట్రంలోకి ప్రవేశించిన అనంతరం మక్తల్?లో మాట్లాడిన ఆయన.. దేశ సమైక్యత కోసమే తాను భారత్ జోడో యాత్ర చేపట్టినట్లు చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో పాటు ఆర్ఎస్ఎస్ దేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నాయని రాహుల్ ఆరోపించారు.

అంతకు ముందు కృష్ణా నది బ్రిడ్జి మీదుగా తెలంగాణలోని మక్తల్ లోకి ప్రవేశించిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు పార్టీ నాయకులతోపాటు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఘన స్వాగతంతో తెలంగాణలో పాదయాత్ర మొదలుపెట్టిన రాహుల్ గాంధీ దారి పొడవునా స్థానికులను పలుకరిస్తూ యాత్ర నిర్వహించారు. కుశల ప్రశ్నలు వేస్తూ.. క్షేమ సమాచారాలు... సమస్యలు అడిగి తెలుసుకుంటూ స్థానికులతో మమేకం అయ్యారు.అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మక్తల్ నుంచి శంషాబాద్ కు ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు. అక్కడ నుంచి ఢిల్లీకి వెళ్లనున్నారు. మూడు రోజుల తర్వాత గ్యాప్ తర్వాత ఈ నెల 27 న తిరిగి రాష్ట్రంలో పాదయాత్రను ప్రారంభించనున్నారు. తెలంగాణలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్రకు దీపావళి పండుగ సందర్భంగా 3 రోజులు విరామం ప్రకటించారు. కర్ణాటక సరిహద్దులో నుంచి ఇవాళ ఉదయమే తెలంగాణలోకి ప్రవేశించిన రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

## ఊపందుకున్న మునుగోడు
# ఉప ఎన్నిక ప్రచారం

మునుగోడు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** యాదాద్రి భువనగిరి జిల్లా: ఉప ఎన్నిక పోలింగ్ గడువు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీ ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీల నేతలు, క్యాడర్ అంతా రోడ్ షోలు, సభలు, సమావేశాలతో బిజీ బిజీగా మారారు. మునుగోడు ఉపఎన్నిక రాజకీయ పార్టీల నేతలకు సవాల్ గా మారడంతో నాయకులతోపాటు క్యాడర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఉప ఎన్నిక ఫలితాలే వచ్చే సాధారణ ఎన్నికలపై ప్రభావం చూపుతాయనే చర్చ జోరుగా సాగుతోంది. పోటా పోటీగా ప్రచారం నిర్వహిస్తూ ఆధిక్యం చాటుకునేందుకు తహతహలాడుతున్న నేతలు ఉప ఎన్నికలో విజయం తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**పతాక స్థాయికి చేరిన ఉప ఎన్నిక వేడి**

పోలింగ్ గడువు సమీపిస్తున్న కొద్దీ ఉప ఎన్నిక వేడి పతాక స్థాయికి చేరుకుంటోంది. ప్రధాన రాజకీయ పార్టీలు మునుగోడులోని సమస్యల్ని పక్కక్కి పెట్టి...కేవలం గెలుపు కోసమే అక్కడి ప్రజల్ని ప్రలోభాలకు గురిచేస్తున్నరనే చర్చ జరుగుతోంది. అటు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటుండటంతో ...బైపోల్ హీట్ పీక్ స్టేజ్ కి చేరుకుంది.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని
# అధిష్టానం చూస్కుంటది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం నోటీసులు ఇవ్వడంపై పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి స్పందించారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కొందరు పార్టీ నేతలు ఎవరికి వాళు ..గా ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. పార్టీ నోటీసులకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఉందన్నారు. నాంపల్లిలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో జానారెడ్డి మాట్లాడారు. ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేసే నేతలను పార్టీ అధిష్టానం ఉపేక్షించాల్సిన అవసరం లేదని జానారెడ్డి అభిప్రాయపడ్డారు. అలాంటి వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ జానారెడ్డి బతిమిలాడడని స్పష్టం చేశారు. మునుగోడులో టీఆర్ఎస్, బీజేపీల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. మాటలకు, మూటలకు మోసపోవద్దని ఓటర్లను కోరారు. దిగజారుడు వ్యవహారాలు చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. "నేతలు ఎలా వ్యవహరిస్తున్నరో ప్రజలు గమనిస్తున్నరు.. వాళ్లకు ప్రజలే తగిన బుద్ధి చెప్తరు" అని కామెంట్ చేశారు.


## అధికార పార్టీ సర్పంచులు
# ఆత్మహత్యలు చేసుకుంటున్రు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే టీఆర్ఎస్ పార్టీకి వేసినట్లేనని బీజేపీ నేత, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. "గత ఎన్నికల్లో చెల్లని రూపాయి ప్రభాకర్ రెడ్డి.. అలాంటి వ్యక్తి ఈ ఉపఎన్నికల్లో ఎలా గెలుస్తాడు" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడా క్యాడర్ లేదని ఎద్దేవా చేశారు. మునుగోడును కేటీఆర్ దత్తత తీసుకుంటానని అనడం విడ్డూరంగా ఉందని, మరి టీఆర్ఎస్ అభ్యర్థి దద్దమ్మనా అని లక్ష్మణ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, టీచర్లు అధికార పార్టీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని లక్ష్మణ్ అన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ లో టీఆర్ఎస్ ను ఓడించినట్లు మునుగోడులో కూడా ఆ పార్టీని ఓడించాలని ఓటర్లకు లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

దుబ్బాక, హుజూరాబాద్ లలో టీఆర్ఎస్ ను ఓడించినట్లు మునుగోడులో కూడా ఆ పార్టీని ఓడించాలని ఓటర్లకు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉప్పల్, ఎల్ బీ నగర్ ప్రాంతాల్లో ఉండే మునుగోడు ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీ కపట నాటకం ఆడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ గెలుపు కోసం ప్రయత్నం చేస్తోందన్నారు.

### కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి షాక్..
### షోకాజ్ నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ హైకమాండ్



Phone : 011-23019080 Ext. 435
011-23792375
E-mail : tariqanwarofficial@gmail.com
Website : www.inc.in

ALL INDIA CONGRESS COMMITTEE

TARIQ ANWAR
General Secretary

24, Akbar Road,
New Delhi-110 011

ORG-20/1319

October 22, 2022

Dear Shri Reddy,

Shri B. ManickamTagore, MP, Incharge Telangana has brought to the notice of the Disciplinary Action Committee ( DAC) that a voice recording is being heard you insisting on Shri Jabbar Bhai, a Congress leader to support the BJP candidate for the Munugode assembly by election on the 3rd November, 2022 who happens to be your sibling against the Congress candidate Smt. Palavi Srvanthi. It is alleged that this voice recording is viral on social media, and prominent electronic and print media.

Prima facie, it is an act of breach of Party discipline. Therefore, this show cause notice is being issued seeking your reply within 10 days as to why disciplinary action not be taken against you as per the provisions of the Constitution of the Indian National Congress.

Yours sincerely,

(Tariq Anwar)
Member Secretary, DAC

Shri Komatireddy Venkat Reddy , MP
Flat No. 16, Vemuna, MS Flats,
Dr. B.D.Marg
New Delhi -110001

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ స్టార్ క్యాంపైనర్..ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి షాక్ ఇచ్చింది. ఇటీవల మునుగోడులో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేయాలని కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఫోన్ కాల్ చేసిన మాటలు రికార్డు అయిన విషయం తెలిసిందే. ఓ కాంగ్రెస్ లీడర్ తో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.అయితే కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ గా ఉండి ఈ రకంగా ప్రవర్తించడంపై అధిష్టానం సీరియస్ అయింది. వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ హై కమాండ్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వెంకట్ రెడ్డి పై పార్టీ క్రమశిక్షణ చర్యలకు సిద్ధమైంది. అయితే చర్యలు ఎందుకు తీసుకోకూడదో 10 రోజులలో సమాధానం చెప్పాలని నోటీసులో పేర్కొంది .మరి ఈ షోకాజ్ నోటీసులపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.


## టీఆర్ఎస్ నాయకులు మునుగోడు
# ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుండ్రు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. మునుగోడులో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తరఫున బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. పలు పథకాల పేరుతో కేసీఆర్ వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఉద్యమ సమయంలో కారు ఈఎమ్ఐ కట్టుకోవడానికి కూడా

వివరాలు 2లో..

## తెలంగాణలో మూడు రోజులు పొడి వాతావరణం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు హెచ్చరికలు ఏమీ లేవని..పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ రోజు 23వ తేదీన నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని మిగిలిన భాగాల నుంచి, భారతదేశం నుంచి పూర్తిగా తిరోగమించాయని తెలిపారు. వాయుగుండం నిన్న రాత్రి తీవ్ర వాయుగుండంగా బలపడిందని, ఇది వాయవ్య

వివరాలు 2లో..

## కేసీఆర్ అంటే
# బీజేపీకి భయం పట్టుకుంది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశానికి సీఎం కేసీఆర్ వేగుచుక్కలా కనిపిస్తున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో మాదిరిగా దేశమంతా ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్ రూపంలో దేశంలో ప్రత్యామ్నాయం కనిపిస్తోందని, ఆయన క్రేజ్ అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తోందని పేర్కొన్నారు. గుజరాత్‌లోనూ కేసీఆర్ పేరు వినిపిస్తుండటంతో బీజేపీ తట్టుకోలేకపోతోందన్నారు. అందుకే సీఎం కేసీఆర్‌ను కట్టడి చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో మంత్రి మాట్లాడారు.దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ

వివరాలు 2లో..

# తెలంగాణలో మూడు రోజులు పొడి వాతావరణం

-మొదటి పేజీ తరువాయి

దిశగా ప్రయాణించి.. ఆదివారం ఉదయం 8:30 కి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దాని పరిసర ప్రాంతాల్లోని తూర్పు మధ్య బంగాళాఖాతంలో కొనసాగిందన్నారు.సాగర్ ద్వీపానికి 670 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని, ఈ తీవ్ర వాయుగుండం వాయవ్య దిశగా కదలి రాగల 12 గంటల్లో మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉందన్నారు. అనంతరం తన దిశను మార్చుకుని ఉత్తర ఈశాన్య దిశగా కదిలి బంగ్లాదేశ్ తీరంలోని తింకొన ద్వీపం, శాండ్విప్ మధ్యలో బరిసల్ కి దగ్గరలో ఈనెల 25 ఉదయానికి తీరం దాటే అవకాశం ఉందన్నారు.

# టీఆర్ఎస్ నాయకులు మునుగోడు ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుండ్రు

-మొదటి పేజీ తరువాయి

డబ్బులు లేని కేసీఆర్ ఇవాళ వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబం మొత్తం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో అన్ని వర్గాలను కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడ్డాక కూడా రైతుల ఆత్మహత్యలు తగ్గలేదని అన్నారు.

మొన్నటి వరకు మునుగోడుపై కేసీఆర్ తీవ్ర వివక్షత చూపారని, ఇప్పుడు బై పోల్ ఉండటంతో డ్రామాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బు, మందు, మటన్, గోల్డ్ బిస్కెట్లు పంచుతూ మునుగోడు ఓటర్లను టీఆర్ఎస్ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏనాడు మునుగోడులో కనబడని టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు... ఉప ఎన్నిక ఉండటంతో ఇవాళ మునుగోడులో మకాం వేశారని మండిపడ్డారు. ప్రజల కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని, ఆయనను గెలిపించి టీఆర్ఎస్ పాలనను అంతం చేయాలని బండి సంజయ్ కోరారు.

# కేసీఆర్ అంటే బీజేపీకి భయం పట్టుకుంది

-మొదటి పేజీ తరువాయి

క్రేజ్ తగ్గిపోతోందని, అందుకే ప్రతిపక్షాలను నిర్వీర్యం చేస్తూ, ప్రాంతీయ పార్టీలను అస్థిరపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నారని గుర్తించి, ఆయనను తెలంగాణకు పరిమితం చేసేందుకే మునుగోడు ఉప ఎన్నిక తెచ్చిందని ఆరోపించారు. దేశభద్రత అంశంపైనే 2024లో ఎన్నికలకు వెళ్తారన్నారు. కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. మునుగోడులో మంత్రులు, ఎమ్మెల్యేల మోహరింపుపై స్పందిస్తూ, తమకు మునుగోడు కొత్తది కాదని, అక్కడికి కొత్తగా వచ్చింది అమిత్ షా, నడ్డా, ఇతర బీజేపీ నేతలన్నారు.

**వచ్చే ఎన్నికల్లో మునుగోడు ప్రభావం ఉంటది..**

నల్గొండ జిల్లాలో సీఎం కేసీఆర్ ఆరేండ్లలోనే ఫ్లోరోసిస్‌ను నిర్మూలించారని, 2014 వరకు రాష్ట్రాన్ని ఏలిన పాలకులకు ఈ సోయి లేకుండా పోయిందని జగదీశ్ రెడ్డి అన్నారు. బీజేపీని ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులు మునుగోడులో టీఆర్ఎస్‌కు మద్దతునిస్తున్నారని, భవిష్యత్‌లోనూ వారితో కలిసి ప్రయాణిస్తామని తెలిపారు. బీజేపీకి నియోజకవర్గంలో లీడర్లు, క్యాడర్ లేకపోవడంతోనే డబ్బులు, మందును పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు.సాధారణ ఎన్నికలకు ముందు జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నిక ప్రభావం వచ్చే ఎన్నికలపై ఉంటుందన్నారు. రాజగోపాల్ రెడ్డి బలమైన అభ్యర్థి కాదని, బద్నాం అయిన బలహీన అభ్యర్థి అన్నారు. రాహుల్ జోడో యాత్రకు పెద్దగా స్పందన రావడం లేదని, పార్టీనే జోడించలేనోడు.. దేశాన్ని ఏం ఐక్యం చేస్తారని విమర్శించారు.

# నేతన్నల సమస్యలపై ప్రధానికి కవిత పోస్ట్ కార్డ్



మన చేనేత పరిశ్రమ దేశ సంస్కృతి, వారసత్వాన్ని నిలబెట్టేందుకు రాజీలేని కృషిచేస్తోందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇటువంటి కీలక పాత్ర పోషిస్తున్న చేనేత పరిశ్రమను ఆసరా అందించి ప్రోత్సహించాల్సింది పోయి.. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ భారాన్ని కేంద్ర ప్రభుత్వం మోపడం సరికాదని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలను వివరిస్తూ ప్రధాని మోడీకి పోస్ట్ కార్డ్ రాసే ఉద్యమాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. దానికి తన సంఘీభావాన్ని కవిత ప్రకటించారు.

ఈనేపథ్యంలోనే తాను కూడా చేనేత కార్మికుల సమస్యలను వివరిస్తూ ప్రధాని మోడీకి పోస్ట్ కార్డ్ రాశానని తెలిపారు. చేనేత వస్త్రాలు, ఉత్పత్తులపై ఉన్న 5 శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇక 'చేనేత రంగాన్ని రక్షించుకుందాం' అనే పిలుపుతో వెబ్ సైట్ వేదికగా మంత్రి కేటీఆర్ ప్రారంభించిన ఒక పిటిషన్ లింక్ ను కవిత తన ట్వీట్ లో షేర్ చేశారు. దానిపై ప్రతి ఒక్కరు సైన్ చేయాలని కోరారు. ఈ లింక్ ను స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులతో షేర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా, బై పోల్ జరుగుతున్న మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో చేనేత కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో వారిని లక్ష్యంగా చేసుకొని రాజకీయ పార్టీలు ప్రచారాస్త్రాలను సంధిస్తున్నాయి.

# కేసీఆర్‌కు అహంకారం ఎక్కువైంది ..

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అహంకారం ఎక్కువైందని, ప్రతిపక్షమే లేకుండా చేయాలని చూస్తున్నారని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఉద్యమకారుడని చెప్పుకునే కేసీఆర్ ప్రశ్నించే గొంతుకలు లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ప్రతిపక్షాలను ఎలా కొంటారని ప్రశ్నించారు. సాధు జంతువులాంటి కాంగ్రెస్‌ను చంపి 12 మంది ఎమ్మెల్యేలను కొన్నారని ఆరోపించారు. అందుకే తాను పులి లాంటి బీజేపీలో చేరానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. బంగారు తెలంగాణ పేరుతో లక్షల కోట్లు-దోచుకున్నారని ఆరోపించారు.

దేశవ్యాప్తంగా చర్చనీయాంశం మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక దేశవ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్ రెడ్డి రాజీనామా నాటి నుంచి ఇప్పటి వరకు నేతలంతా మునుగోడు గురించే మాట్లాడుకుంటూ.. చర్చించుకుంటున్నారు. ఎన్నిక పోలింగ్ దగ్గరపడుతున్న కొద్దీ ఒకరిపై ఒకరు ఆరోపణలు, సవాళ్లకు ప్రతిసవాళ్లు చేసుకుంటున్నారు. దీంతో ఉప ఎన్నిక మరింత హీటెక్కింది. గతంలో ఎన్నడూ లేనంతా ఉపఎన్నిక గెలుపును పార్టీలు సవాల్ గా తీసుకుని హోరాహోరీగా తలపడుతుండడం హాట్ టాపిక్ అయింది.

మునుగోడు నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా చాలా గ్రామాల్లో సరైన రోడ్లు లేవు. రోడ్లు అధ్వాన్నంగా ఉంటడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని ఏరియాల్లో 2014 కంటే ముందు నుంచి ఎవరూ పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. కేవలం ఉప ఎన్నికలు రావడంతోనే మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో మునుగోడులోనే మకాం వేసి.. హడావుడిగా రోడ్లు వేయిస్తున్నారు. ఏళ్ల తరబడి గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతుంటే ఎవరూ.. ఏ రోజూ పట్టించుకోలేదు కానీ.. ఇప్పుడు కేవలం మంత్రుల వాహనాలు తిరగడం కోసమే రోడ్లు వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

చాలా మంది అర్హులకు పెన్షన్ రావడం లేదు. అయితే టీఆర్ఎస్ కి చెందిన వారిని ఒకలాగా.. ఇతర పార్టీల వారిని మరోలాగా లోకల్ లీడర్లు ట్రీట్ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. టీఆర్ఎస్ కు చెందిన వారికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. అవేమి పట్టించుకోకుండా కేవలం తామ పార్టీ గెలిస్తే చాలంటూ నేతలు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంత డబ్బు ఖర్చు చేసైనా పక్కాగా గెలవాలనే తీరుతో ముందుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే మందు, విందులతో మునుగోడు గుప్పుమంటోంది. ఉదయం నుంచే యువతను మద్యం మత్తులో దించుతున్నట్లు తెలుస్తోంది. ఇక రైతుబంధు, రుణమాఫీ విషయంలో రైతుల్లో అసంతృప్తి ఉన్నా...దానిపై టీఆర్ఎస్ లీడర్లు ఎలాంటి క్లారిటీ ఇవ్వడం లేదు. ఇప్పటికైనా సమస్యలపై నేతలు ఫోకస్ చేయాలని మునుగోడు ప్రజలు కోరుతున్నారు.

# బ్రిటన్ లో వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు



లండన్: బ్రిటన్ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. కొత్త ప్రధానిని ఎన్నుకునేందుకు అధికార కన్జర్వేటివ్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ వారంలోనే కొత్త ప్రధానిని ఎన్నుకోనున్నట్లు కన్జర్వేటివ్ పార్టీ ప్రకటించింది. మరోసారి భారత సంతతికి చెందిన రిషి సునక్ పేరు తెరపైకి వచ్చింది. ఆయనకు 100 మంది ఎంపీల మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించాలంటే మళ్లీ బోరిస్ జాన్సన్ కు అధికారం కట్టబెట్టాలనే వారి సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది. దీంతో బోరిస్ జాన్సన్ కూడా మళ్లీ రేసులోకి వచ్చారు.

కుటుంబంతో విహార యాత్రలో ఉన్న ఆయన హుటాహుటిన యూకేకి తిరిగి వచ్చారు. ప్రస్తుతం బోరిస్ జాన్సన్ కు 45 మంది ఎంపీల బలం ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా సభ్యుల మద్దతు కోసం ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ సభ్యులను కోరుతున్నట్లు తెలుస్తోంది. పోటీలో ఉన్నట్లు అటు రిషి సునక్, ఇటు బోరిస్ జాన్సన్ అధికారికంగా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ప్రధాని రేసులో ఎవరు ఉంటారనేది ఆసక్తిగా మారింది.

# అనారోగ్యంగా బాధపడుతున్న యువకుడిని పరామర్శించిన బి ఎల్ ఆర్........

**యువకుడికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి హరీష్ రావు ను కోరిన బి ఎల్ ఆర్......**



(ఎల్బీనగర్/శుభ తెలంగాణ)కామినేని హాస్పిటల్ ఐ సి యు లో చికిత్స పొందుతున్న నాచారం కు చెందిన నిఖిల్ సాయిని పరామర్శించిన బి ఎల్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మా రెడ్డి.వివరాల్లోకి వెళితే నిఖిల్ సాయి గత కొద్ది కాలంగా లివర్ వ్యాధి సమస్యతో బాధపడుతున్నాడు. నిఖిల్ సాయికి మెరుగైన చికిత్స కోసం ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు తో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడి మెరుగైన చికిత్స అందెట్లుగా ఏర్పాట్లు చేయించారు. అలాగే అనారోగ్యంగా బాధపడుతున్న నిఖిల్ సాయికి తమ వంతు సహాయాన్ని బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా అందజేస్తామని వారి కుటుంబ సభ్యులకు బండారి లక్ష్మారెడ్డి తెలిపారు

# మర్రిగూడను అభివృద్ధి చేస్తాం.. బీజేపీని నమ్మి మోసపోవద్దు



బీజేపీ నేతల మాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దని మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. మునుగోడు ఎన్నికల తేదీ దగ్గర పడగానే బండి సంజయ్, రఘునందన్, ఈటెల రాజేందర్ ఆరోగ్యం బాగోలేదంటున్నరని, ఇప్పుడు రాజగోపాల్ రెడ్డి కూడా అలాగే చేస్తడని మంత్రి తెలిపారు. బీజేపీ వాళ్ల రాజకీయం అలాగే ఉంటదని, చెయ్యి విరిగిందని ఒకరు, కాలు విరిగిందని ఒకరు సానుభూతి కోసం ప్రయత్నిస్తరని, అలాంటివి నమ్మి మోసపోవద్దని చెప్పారు.

ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఫంక్షన్ హాల్లో మర్రిగూడ గ్రామ ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మునుగోడు నుంచి వలస వచ్చిన వారు సొంత ఊర్లకు పోయే రోజులు చాలా దగ్గరలో ఉన్నాయని ఆయన చెప్పారు. శివన్నగూడెం చెరువులో నీళ్ళు పోయించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు.తెలంగాణ పథకాలవల్ల భూమి విలువ ఎంతో పెరిగిందన్నారు. తెలంగాణ ఎంత బాగుపడ్డదో మీ కళ్ళ ముందే కనిపిస్తుందని చెప్పారు. అప్పట్లో తెలంగాణ కోసం మేము రాజీనామా చేస్తే.. బీజేపీ కిషన్ రెడ్డి రాజీనామా చేయలేదని మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. మర్రిగూడ దిక్కు మర్రిచూడని రాజగోపాల్ రెడ్డికి మనం ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.మంచి మనసున్న మర్రిగూడెం ప్రజలకు అదృష్టంకొద్దీ తాను ఇన్‌చార్జిగా వచ్చానని వ్యాఖ్యానించారు. మీ గ్రామ ప్రజలంతా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నారని, అంతకుమించి ఏమీ అడగటం లేదని మంత్రి చెప్పారు. నేను మీకిచ్చే హామీ ఒక్కటేనని, మూడు నెలలకు ఒకసారి మీ ఊరుకు వస్తానని, అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

# స్నో కింగ్‌డమ్ ఇండియాస్ లార్జెస్ట్ స్నో థీమ్ పార్క్ ప్రారంభం పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్ కొత్తగూడలోని AMB మాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్నో కింగ్‌డమ్ ఇండియాస్ లార్జెస్ట్ స్నో థీమ్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పువ్వాడి గురు ప్రసాద్, పువ్వాడి చంద్రశేఖర్, కుమార్, నిజాముద్దీన్, షాంషోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## సదర్ సమ్మేళనం భారీ పోస్టర్ ఆవిష్కరణ..

# మంత్రి తలసానికి ప్రత్యేక ఆహ్వానం..

హైదరాబాద్ : యాదవ సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించే సదర్ సమ్మేళనానికి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్ ఆధ్వర్యంలో మంత్రిని సదర్‌కు ఆహ్వానించారు. అనంతరం సదర్ సమ్మేళనం భారీ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు సదర్‌కు ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు- చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం నారాయణ గూడ, ముషీరాబాద్‌లో నిర్వహించే సదర్‌కు జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, ఎలెక్ట్రికల్, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు-, కల్చరల్ శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే ఆయా శాఖల అధికారులకి మంత్రి ఏర్పాట్లపై ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి, శంకర్ రావు, గులాబ్ సింగ్ గంగపుత్ర, నీలం వేణు యాదవ్, జిట్టా ఆంజనేయులు, ఎడ్ల వరుణ్ కుమార్ యాదవ్, అభినందన్ యాదవ్, ఆశ్రిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి



**వికారాబాద్ :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. యాలాల మండలం జుంటు-పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి భీమయ్య కుటు-ంబం శ్రీశైలం దైవదర్శనానికి ఆటోలో బయలుదేరారు. శ్రీశైలం వెళ్లే దారిలో నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలంలో వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో జంటు-పల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన ఇవారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. వెంటనే స్థానికులు వీరిని ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.

# ఉర్సు ఉత్సవాలు



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో హాజరత్ సయ్యద్ షారాజ్ హుస్సేనీ బాబా దర్గా ఉర్సు గంధం ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది ఈరోజు గంధం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది దర్గా 400 సంవత్సరాల క్రితం నుండి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ సంవత్సరం కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్ దర్గా ప్రతినిధులు ముతవల్లి (సయ్యద్ షాకీర్ హుస్సేనీ ) పాష హుస్సేనీ, సయ్యద్ యహ్ యా హుస్సేనీ , సయ్యద్ ఇక్బాల్ హుస్సేనీ , సయ్యద్ మక్బూల్ హుస్సేనీ, సయ్యద్ ,మహమ్మద్ ఇనాం, సయ్యద్ ఖుర్షిద్ల్ హుస్సేని, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ చౌరస్తాకు దివంగత డాక్టర్ ఉండ్రు మార్గ్ గా నామకరణం చేయాలి



జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తాకు దివంగత డాక్టర్ ఉంద్రు మార్గ్ గా నామకరణం చేయాలని జనగామ ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం జనగామలో డాక్టర్ ఉంద్రు 110వ వర్ధంతి సందర్భంగా సమాది వద్దకు వెళ్ళి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జనగామలో 1902లో ప్రస్తుతం ఉన్న బస్టాండు, చౌరస్తా, ఉన్నపుర బాప్టిస్ట్ చర్చి,ఎరియా కలుపుకుని ప్రెస్టన్ వరకు నలుదిక్కులా డాక్టర్ ఉంద్రు 87,88,89,158, 147 సర్వే నంబర్లలో 60 ఎకరాల భూమి కొనుగోలు చేశారని అన్నారు. ఉంద్రు మిషనరీ రూథర్ పేద బడుగు వర్గాలకు విద్య, వైద్యం బాప్టిస్ట్ సంఘాల స్థాపనకు కృషి చేశారని గుర్తు చేశారు. మహనీయుల సేవలు అందించిన వారి స్మారకార్థం జనగామ చౌరస్తా కు దివంగత డాక్టర్ ఉంద్రు మార్గ్ గా నామకరణం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రెవ . డాక్టర్ పిలిప్, కర్రోల్ల జాన్, బక్క శ్రీను, రాజారత్నం, దామెర జేమ్స్, చర్చి సభ్యులు ప్రెస్టన్ ఇన్ స్టిట్యూట్ స్టాఫ్, స్త్రీల సమాజం పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు

- చదువుకున్న తోటి స్నేహితుడు మృతి చెందడంతో ఆ కుటుంబానికి 72 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత



యాచారం మండల పరిధిలోని మల్కిజుగూడ గ్రామానికి చెందిన కాంటే కార్ శ్రీనివాస్ 1992.1993 బ్యాచ్ కు చెందిన వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి పూర్వ విద్యార్థులు మానవతా దృక్పథంతో అతని కుటుంబానికి అండగా నిలవాలన నే దృఢ సంకల్పంతో ఈ రోజు శ్రీనివాస్ కుటుంబానికి తోటి మిత్రులు 72 వేల రూపాయల ఆర్థిక సాయం అతని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఓయమ్మ శ్రీనివాస్ కుటుంబంతోపాటు మిత్రులకు ఎలాంటి ఆపద ఉన్న ఎలాంటి కష్టం ఉన్న ఆదుకోవడానికి మేమందరం కట్టుబడి ఉన్నామని తెలియజేస్తున్నాం. శ్రీనివాస్ కుటుంబానికి కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటామని మిత్రులందరికీ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జంగయ్య, మేడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మక్కపల్లి శ్రీనివాస. అడ్వకేట్ జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్,ఆర్టీసీ డ్రైవర్ సిహెచ్ బాలయ్య, యాచారం మండలం మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డి రాములు,మంజులా రెడ్డి, జ్యోతి రెడ్డి,విజయలక్ష్మి, జంగారెడ్డి,సిఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి,వి శ్రీనివాస్,జి రమేష్, విజయలక్ష్మి తో బాటు సహకరించిన తోటి మిత్రులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# దూలపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యేల పర్యటన

## తీరిన దూలపల్లి ప్రజల సమస్య..2 నెలల వ్యవధిలో పూర్తికానున్న పనులు



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు.



దూలపల్లి చౌరస్తా నుండి పాదయాత్రగా నాయకులు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి చౌరస్తా వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఆదివారం నాడు స్థానిక ఎమ్మెల్యే కేపి వివేకానంద్. మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో పాటు ట్రాఫిక్, మున్సిపాలిటీ అధికారులతో కలిసి పర్యటించారు. నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ తో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.దూలపల్లి చౌరస్తా వద్ద ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా కొంపల్లి చౌరస్తా నుండి దూలపల్లి మీదుగా బహదూర్ పల్లి వెళ్లే రోడ్డులో స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యేలు పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. గుంతలమయమైన రోడ్డుతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వేగంగా రోడ్డు ప్యాచ్ వర్కులకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా కొంపల్లి చౌరస్తా నుండి దూలపల్లి మీదుగా బహదూర్ పల్లి వెళ్లే రోడ్డు అభివృద్ధికి ఇప్పటికే రూ.20 కోట్లు మంజూరై.. టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో పనులు వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, స్థాయిక కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ రఘు, వైస్ చైర్మన్ గాంగ్య నాయక్, ట్రాఫిక్ ఏ.సీ.పీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎన్డిపి సీ.ఈ వసంత, ఎస్ఈ ఆనంద్, ఈఈ నారాయణ, డిఈ నరేందర్, ఏఈ రామారావు, సీఐలు ప్రశాంత్,రాజు మరియు సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, సొసైటీ చేర్మన్ గిరీష్ నరేందర్. తెరాస సీనియర్ దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్. నాయకులు గిరీష్ సతీష్ కుమార్.డా: వెంకటేష్ బర్మా.ప్రవీణ్ బర్మా. మున్సిపాలిటీ తెరాస పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణనే అంబేద్కర్ ఆశయ సాధన సంఘం లక్ష్యం నత్తి మైసయ్య





అంబేద్కర్ ఆశయ సాధన సంఘం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి జ్ఞాన మాల అలంకరణ చేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకునే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ ఆదివారం తో 192వారాలుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి లిమైసయ్యలిగారు పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణనే అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ప్రథమ కర్తవ్యం అని తెలిపాడు. అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని తెలిపాడు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలోని పీఠికలో పేర్కొన్న లక్ష్యాలు అమలైనప్పుడు మాత్రమే అణగారిన వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో నడిచినట్లుగా భావించాల్సి వస్తుందని అందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చాడు. బహుజన బిడ్డలందరూ విజ్ఞానవంతులు కావడానికి విద్య ఒక్కటే సరియైన మార్గమని , విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరాడు. వచ్చే అంబేద్కర్ జయంతి లోపు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోటు పై ముద్రించకపోతే దేశవ్యాప్త ఉద్యమానికి ఇక్కడినుండే శ్రీకారం చుడతామని ప్రభుత్వాలని హెచ్చరించాడు.

ఎన్నికల అప్పుడే అంబేద్కర్ పేరు జపించి లబ్ధి పొందాలని చూసే రాజకీయ నాయకులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చాడు. రాబోయే 200 వారాల జ్ఞానమాల కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్రవ్యాప్తం నీలిమయం కావాలని అందుకు ఇప్పటినుంచే సన్నాహకాలు ప్రారంభించాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులను కోరాడు. తెలంగాణ బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికాల రవీందర్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని అప్పుడు మాత్రమే మనకు లభించే హక్కులు తెలుస్తాయని అన్నారు. ఒకప్పటి రవి అస్తమించని అని పిలవబడే బ్రిటిష్ సామ్రాజ్యం నేడు ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాలాడుతుందని కానీ నేడు భారత ఆర్థికవ్యవస్థ ఇంత పటిష్టంగా ఉండడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ గారి యొక్క ఆర్థిక ఆలోచన విధానాలే కారణమని కొనియాడారు కాబట్టి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని భారత కరెన్సీ పై ముద్రించాలని డిమాండ్ చేయడం జరిగింది. బహుజన సోదరులందరూ విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి మన సమాజం అంతా విద్యావంతులు కావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. తెలంగాణ భూరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య గారు పాల్గొని మాట్లాడుతూ నేడు పేద ప్రజలకు భూమి లేకుండా పోయిందని భూమి అంతా కొంతమంది భూస్వాముల చేతుల్లోనే ఉంది అని తెలుపుతూ భారత రాజ్యాంగం ప్రకారం సంపద అంతా అందరిది అని తెలియజేస్తూ ప్రతి పేదవానికి భూమి అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని తెలిపాడు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీ ప్రకారం భూస్వాముల నుండి భూమిని సేకరించి ప్రతి పేదవానికి పంచి పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. దీనికోసం ప్రతి ఒక్క మేధావుల సలహాలు తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించాడు. ఈ సందర్భంగా భూ రక్షణ సమితి యొక్క డిమాండ్స్ లో కూడిన ప్రతులను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు ఎక్కిరాల లక్ష్మీ నరసయ్య, రాపోలు శ్రీరాములు, నత్తి విజయ్. కామగల బాబు, చంటి కిషన్ ,మందుల సూర్య కిరణ్, చినింగళ్ళ మల్లేష్ ,జి వెంకటేష్, కిషోర్, ఈతకోట గోపాలకృష్ణ, డ్రైవర్ సంఘ అధ్యక్షుడు యేసు రాజు, బొల్లం శశి కుమార్, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

- తుంగతుర్తి ఎమ్మెల్యే డా ' గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరికి తుంగతుర్తి ఎమ్మెల్యే డా' గాదరి కిషోర్ కుమార్ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయకేతనంగా.. అవనికంతా ఆనంద విజయోత్సాహంగా.. అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞాన దీపాలను వెలిగించే తేజోత్సవంగా జరుపుకునే పండగ దీపావళి అని, ఈ దీపావళి ప్రజల జీవితాల్లో మరింత సుఖ, సంతోషాలను వెదజల్లి వెలుగులు ఇవ్వాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుండడంతో ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని, అందరి ముఖాల్లో సంతోషం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ అన్నారు. ప్రజలందరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకొవాలని ఆయన సూచించారు.

# మర్రిగూడ గ్రామ ప్రజలతో ఆత్మీయ సమావేశం

- ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు
- తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఎల్బీ నగర్ సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని పింఢి పుల్లారెడ్డి గార్డెన్ లో మర్రిగూడ గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావుతో కలిసి హాజరైన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,
ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ మునుగోడు నుండి వలస వచ్చిన వారు సొంత ఊరుకు పోయే రోజులు చాలా దగ్గరలో ఉన్నాయి.
శివన్నగూడెం చెరువులో నీళ్ళు పోయించి ఆ ప్రాంతం సస్యశ్యామలం చేస్తాం. తెలంగాణ పథకాలు వల్ల భూమి విలువ ఎంతో పెరిగింది. తెలంగాణలో ఎకరం అమ్మితే, కర్ణాటకలో వంద ఎకరాలు వస్తున్నాయి. తెలంగాణ ఎంత బాగుపడ్డది అనేది మీ కళ్ళ ముందే ఉన్నది. నాడు బీజేపీ కిషన్ రెడ్డి రాజీనామా చేయలేదు. తెలంగాణ కోసం మేము రాజీనామా చేశాం. మర్రిగూడ దిక్కు మర్రి చూడని, రాజగోపాల్ రెడ్డికి మనం ఎందుకు ఓటు వేయాలి. మంచి మనసున్న మర్రిగూడెం కు అదృష్టం కొద్ది నేను ఇంచార్జీగా వచ్చిన. అందరిదీ ఒకే మాట, మా మర్రిగూడ అభివృద్ధి చేయండి అంటున్నారు. అంతకు మించి ఏం అడగటం లేదు. నేను మీకిచ్చే హామీ ఒక్కటి, మూడు నెలలకు ఒక్కసారి మీ ఊరు వస్తా, అభివృద్ధి చేసి చూపిస్తా.



ఓటు వేసి మోస పోవద్దు. గోస పడద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింట ప్రచారం



మునుగోడు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి విజయం సాధిస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ టి.పి.సి.సి కార్యదర్శి, చౌటుప్పల్ క్లస్టర్ ఇంచార్జ్ కొత్తకుర్మ శివకుమార్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తకుర్మ శివకుమార్ తో కలిసి ప్రచారం పాల్గొన్న జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, తుర్కయాంజల్
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఈ సంధర్బంగా మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12, వార్డులల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ కామేష్,జంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్, సైదులు,శివ,వివిధ వార్డు అధ్యక్షులు సత్యం, రమేష్, శ్రీనివాస్,నాగరాజు,రామ్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వెంటనే కల్పించాలి



గిరిజన ఉద్యోగ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వి హాతిరాం నాయక్. ఇల్లందు ఈరోజు ఇల్లందులో జరిగిన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఏ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరాం నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేయబట్టాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి రాజస్థాన్ చతిస్గడ్ పంజాబ్ రాష్ట్రాల తరహాలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఒకే జిల్లాలో భార్యాభర్తలు పనిచేసే విధంగా కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి శంకర్ నాయక్ బి రాంజీ నాయక్ బి వెంకటేశ్వర్లు రవి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అమరుల కుటుంబాలను కేసీఆర్ ఫ్యామిలీ మోసం చేసింది- డాక్టర్ కే ఏ పాల్



అమరవీరుల కుటుంబ సభ్యులు తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ప్రచారం చేసిన ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్. ఈరోజు మర్రిగూడ మండలం చండూరు గట్టుప్పల మండలాలలో తెలంగాణ అమరుల కుటుంబ సభ్యులు ఉద్యమకారులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే ఏ పాల్ మాట్లాడుతూ 1500 మంది అమరుల కుటుంబాలను కేసీఆర్ ఫ్యామిలీ మోసం చేసిందని ఆరోపించారు. ఉద్యమకారుల పరిస్థితి అందులోని వికలాంగులుగా ఉద్యమకారుల పరిస్థితి దయనీయంగా ఉందని వాపోయారు. తెలంగాణ ఉద్యమకారుడు నాగరాజు మాట్లాడుతూ నా తల్లిదండ్రులను చూసుకోవలసిన ఈ వయసులో కేవలం కేసీఆర్ వల్లనే వాళ్లకు భారంగా బతుకుతున్నానని తెలిపారు. పత్తి వేరే కూలీల వద్దకు వెళ్ళే ఓటేయమని అడిగారు. తెలంగాణ అమరుల కుటుంబ సభ్యులు వరంగల్ రవి మాట్లాడుతూ మా పిల్లల ప్రాణ త్యాగాలతో కుర్చీ ఎక్కిన కేసీఆర్ ఈరోజు మమ్మల్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మరో కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రఘుమా రెడ్డి మాట్లాడుతూ బిజెపి టిఆర్ఎస్ పార్టీలో కారణమన్నారు. అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు గ్రూప్ 2 పోస్ట్ ఇచ్చి న్యాయం చేయాలన్నారు. ఈ రెండు చేస్తామని ఏ పార్టీ అయితే వాగ్దానం చేస్తదో ఆ పార్టీకి మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరుల కుటుంబ సభ్యులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంగం నూతన కమిటీ ఎన్నిక

- ముదిరాజ్ సంగం గ్రామ శాఖ అధ్యక్షుడిగా సామ బాలకృష్ణ ముదిరాజ్



యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ముదిరాజ్ మహాసభ యాచారం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంగం గ్రామ శాఖ అధ్యక్షుడిగా సామ బాలకృష్ణ ముదిరాజ్ , ఉపాధ్యక్షుడిగా గుణమోని రాఘవేందర్ ముదిరాజ్ , మేకం బాలరాజ్ ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి గుణమోని గణేష్ లతో పాటు పూర్తి స్థాయి కమిటీని నియమించారు. ఈ సందర్భంగా సామ బాలకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం పెట్టుకొని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ముదిరాజ్ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం నూతన కమిటీని సత్కరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భాషమోని యాదగిరి,గుణమోని యాదగిరి ,నూకం హరిప్రసాద్ ,నుకం రామస్వామి,సామ వెంకటేష్ ,భాషమోని ఈశ్వరయ్య,ఎడ్ల రజినీకాంత్ ,సామ పవన్,
సామ మల్లేష్ ,నూకం కృష్ణ,ముదిరాజ్ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండల ప్రజలకు దీపావళీ శుభాకాంక్షలు

- యాచారం మండల జడ్పీటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య




యాచారం మండల ప్రజలందరికి జడ్పీటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా కోటి ఆనందాల దీపాలు వెలగాలని గాయం సావిత్రి ఆకాంక్షించారు. 'దీపావళి యొక్క దైవిక కాంతి అందరికీ శాంతి, శ్రేయస్సు, ఆనందాన్ని అందిస్తుంది. దీపావళి చెడుపై మంచి సాధించే విజయాన్ని సూచిస్తుంది.

## యాదవుల సదర్ ఉత్సవాలకు రెడీ అవుతున్న 1800 కిలోల " శ్రీ కృష్ణ "దున్న రాజు



హైదరాబాద్ నగరంలో యాదవులు నిర్వహించే సదర్ ఉత్సవాల్లో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది నిర్వహించే సదర్ ఉత్సవాలలో " శ్రీ కృష్ణ" అనే దున్న యువరాజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ముషీరాబాద్ మాజీ కార్పొరేటర్ ఎడ్ల హరిబాబు యాదవ్ హర్యానా నుంచి ఈ ముర్రా జాతి యువరాజును సదర్ ఉత్సవానికి తీసుకురావడం జరిగింది.



ఐదేళ్ల వయసు గల ఈ శ్రీకృష్ణ అనే దున్న యువరాజు 1800కి లో ల బరువు ఏడు అడుగుల ఎత్తు 18 అడుగుల పొడవు ఉంది. ఈనెల 27న నిర్వహించే సదరు ఉత్సవాల్లో స్పెషల్ ఈ దున్నరాజె. ముషీరాబాద్ నుంచి నారాయణగూడ వరకు ఈ సదర్ సమ్మేలనం కార్యక్రమం నిర్వహించనున్నారు.



## రిపోర్టర్ ముసుగులో వసూళ్ల దందా....

జనగామ జిల్లా కొడకండ్ల మండలం మైదాం చెర్వు తండాకు చెందిన ధరవత్ అనిల్ కుమార్ అనే వ్యక్తి జర్నలిస్ట్ (నిజం న్యూస్) ముసుగులో వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేసేవాడు... చివరకు విసుగు చెందిన వ్యాపారస్తుల పోలీసులను ఆశ్రయించారు... వ్యాపారస్తుల ఫిర్యాదును అందుకున్న ఆలేరు పోలీసులు విచారణ చేసి నిందితుని అతనికి సహకరించిన ధరావత్ గోపాల్ అనే మరో వ్యక్తిని అదుపులో తీసుకున్నారు...
జనగామ జిల్లాలో గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి.. ఎవరైనా బెదిరించి డబ్బులు వసూలు చేస్తే నిర్భయంగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగలరని స్థానిక పోలీసులు వారికీ అండగా వుంటారని తెలియజేశారు..

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం



కరీంనగర్ నుండి గుంటూరు జిల్లా నరసరావుపేట కు ప్రయాణికులతో వెళ్తున్న ఆర్. టి. సి. బస్ నల్గొండ జిల్లా నకిరేకల్ లో బస్టాండ్ దాటాక బస్సు లో ప్రమాద వశాత్తు ఇంజిన్ నుండి మంటలు చెలరేగాయి, ఈ విషయాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తతో పక్కకు ఆపి ప్రయాణికులను దింపారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com